


# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, సెప్టెంబర్ 9, 2023 | పేజీలు


### పేద ప్రజల సంక్షేమమే
# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-ఎమ్మెల్యే అరూరి**

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** తెలంగాణలో పేద ప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ మడికొండ కి చెందిన 4 గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 2 లక్ష 50 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### హైస్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు
# స్కిట్, కవితలు పాటల రచన పోటీలు

**-కలెక్టర్ పి. ప్రావీణ్య**



**వరంగల్, సెప్టెంబర్ 8, మనం ప్రతినిధి :** స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా జిల్లా లోని ఓటర్లను చైతన్యం పరిచేందుకు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థులకు స్కిట్, కవితల పోటీలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్కిట్ పోటీలకు 9 నుండి 12 వ తరగతి చదువుతున్న వారు ఒక కేటగిరీగా, డిగ్రీ ఆ పైన చదువుతున్న వారు ఒక కేటగిరీగా నామినేషన్లు తీసుకోబడునని తెలిపారుయువ, పట్టణ ఓటర్లు ఎక్కువగా ఓటింగ్ లో పాల్గొనేలా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నైతికంగా ఓటువేసే విధంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవిగా ఉండాలన్నారు. ఇలా వచ్చిన స్కిట్ లలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి కి 10 వేలు, రెండవ బహుమతి కి 8 వేలు, మూడవ బహుమతి కి 5 వేలు వీటితో పాటు సర్టిఫికేట్ ఇవ్వబడునని అన్నారు. ఈ స్కిట్ లు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, భాషలలో దేనిలోనైనా, చేయవచ్చునని, జిల్లా స్థాయిలో ఎన్నిక కాబడిన స్కిట్ లను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ బహుమతి కి 20 వేలు, ద్వితీయ బహుమతి కి 15 వేలు, తృతీయ బహుమతి కి 12 వేలతో పాటు సర్టిఫికేట్ లు అందజేస్తారని తెలిపారు. ఈనెల 18 వ తేదీ లోగ స్కిట్ కి సంబందించిన ఫోటో లు, వీడియో లను అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి 9848878455 అనే నెంబర్ కు వాట్సాప్ పంపించాలన్నారు. 9 నుండి 12 వ తరగతి విద్యార్థులకు పద్యాలు, కవితలు, పాటల రచన పోటీలు వీటీలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి కి 5 వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతి కి 4 వేలు, సర్టిఫికేట్, తృతీయ బహుమతి కి 3 వేలు, సర్టిఫికేట్ ఇవ్వబడునని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి కి 10 వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతి కి 8 వేలు, సర్టిఫికేట్, తృతీయ బహుమతి కి 5 వేలు, సర్టిఫికేట్ ఇస్తారని పాటలు, పద్యాలు, కూడా నాలుగు భాషలలో దేనిలోనైనా ఉండవచ్చునని అన్నారు. జిల్లాలోని 9,10 వ తరగతి విద్యార్థులు తమ రచన లని తమ స్కూల్ హెడ్‌మాస్టర్ కి అలాగే, ఇంటర్ విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్ కి సెప్టెంబర్ 18 లోపు పంపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది ఓటు హక్కు



**జనగామ, సెప్టెంబర్ 8, మనం ప్రతినిధి :** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం జనగామ పట్టణం షామీర్‌పేట రోడ్డు లోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ లో ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాముఖ్యత పై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్న వారు ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో/ లేదో పరిశీలించుకోవాలని సూచించారు, ఎన్నికల నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగం పై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సోషల్ మీడియా పాటల రూపంలో ప్రత్యేక వాహనాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలతో కలెక్టర్ ఓటు అవగాహనపై చిట్ చాట్ చేస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, జనగామ ఆర్డీఓ మురళీకృష్ణ, సాధిక్ ఫౌండేషన్ సాధిక్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ రజిత, ఏఈఆర్ఓ శేఖర్, విద్యార్థినీ తదితరులు పాల్గొన్నారు.

### " ఇంటర్నల్ హ్యాకథాన్ ఫర్ ఎస్ఐహెచ్ 2023"
# విజయవంతం



**హసన్‌పర్తి, సెప్టెం బర్ 8, మనం న్యూస్ :** 6 మంది విద్యార్థులతో 85 టీమ్‌లు చురుకుగా పాల్గొన్నాయని, వారి ఆవిష్కరణలను ప్రదర్శించారని, కార్యక్రమం విజయవంతమైంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి వెల్లడించారు. కిట్స్ వరంగల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-నెట్‌వర్క్స (సిఎస్ఇ-ఎన్) విభాగము వారు ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) తో కలిసి కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) కి చెందిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సి-ఐ స్క్వేర్ అర్ఈ) కింద "ఇంటర్నల్ హ్యాకథాన్ ఫర్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023 (ఎస్ఐహెచ్)" అనే ప్రోగ్రాం విద్యార్థుల సాంకేతికంగా నైపుణ్యాభివృద్ధి సామర్థ్యాల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్ లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించబడింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌అశోక్ రెడ్డి -మిగతా 2లో

## మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉచిత చేప పిల్లల పంపిణీ

### -సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్



**పర్వతగిరి, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** మత్స్య కారుల సంక్షే మానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ అన్నారు. శుక్రవారము గ్రామములోని పోలుకమ్మ చేరవు,కొచ్చేర్వు, బైరోనికుంట, అవ్వగారి చెరువు లో ముదిరాజ్ కులస్థులతో కలిసి ఉచిత చేప పిల్లలను వదిలారు. అనంతరం ఎంపిటిసి మాదుగుల రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే మత్స్యకారుల జీవితాలు మారాయన్నారు. సీఎం కేసీఆర్ మత్స్య సంపదను పెంచేందుకు పెద్ద ఎత్తున నిధులు నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు నూనే యాకాంతం ,గూగులోత్ వీరన్న, కొండ వెంకటేశ్వర్లు, నీరటి వెంకటేశ్వర్లు, నీరటి పాపయ్య, నీరటి రాజు, అలువాల రాజు, నూనే రాంచందర్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఇస్లావత్ హరీష్, యూత్ నాయకులు అజయ్, ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.

## పెరిగిన నిత్యవసర ధరలు తగ్గించి,ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** శుక్రవారం చేన్నరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం ఎమ్మార్వోకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి నవీన్ల స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరాల ధరలు నియంత్రించడంలో విఫలం అవుతూ ప్రజలపై బారాలుమోపుతున్నాయని ఆయన అన్నారు, రేషన్ ప్రజా పంపిణి ద్వారా 16 రకాల నిత్యవసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు పూర్తయి నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని తక్షణమే మళ్లీ సర్వే చేసి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నిరుద్యోగ నిర్మూలనకు ఖాళీగా ఉన్న ఉద్యోగపోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పేదలందరికీ పార్టీలకతీతంగా గృహలక్ష్మి పథకం అమలు చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మొగులొజు శారద, పరికి మధుకర్, పోగుల అశోక్, కుక్కల సతీష్, , కౌసల్య,సుభద్ర,ఉషారాణి , అలివేలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల నష్ట పరిహారంలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ధర్నా, రాస్తారోకో

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల కేంద్రంలో నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారి పై శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బైటాయించి పంట నష్ట పరిహార అవకతవకల పై పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణకు అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడారు. రబీ సీజన్ లో గ్రామాల్లోని రైతులు వడగండ్ల వర్షానికి పంటలు దెబ్బ తిని తీవ్రంగా నష్ట పోయారన్నారు.

# సున్నితమైన పోలింగ్ కేంద్రాల నివేదికను సత్వరమే రూపొందించాలి

### కలెక్టర్ సిక్తా పట్నాయక్



**హనుమకొండ, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** ఎన్నికల వ్యయ నియంత్రణలో భాగంగా సున్నితమైన పోలింగ్ కేంద్రాల నివేదిక ను సత్వరమే రూపొందించాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఎన్నికల అధికారులను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు సిపి ఏవి రంగనాథ్ హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్త పట్నాయక్, ప్రవీణ్యా, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎన్నికల సహాయ వ్యయ నియంత్రణ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, అకౌంటింగ్ టీం సభ్యులు ఎన్నికల నియంత్రణ పర్యవేక్షించాల న్నారు. ఎన్నికల్లో డబ్బుల పంపిణీ, మద్యం నియంత్రణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ నిఘా ఉంచాలని ఆదేశించారు.గత ఎన్నికలలో అక్రమ మద్యం, డబ్బు రవాణా జరిగిన రిపోర్ట్ ల ఆధారంగా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల సహాయ వ్యయ నియంత్రణ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, అకౌంటింగ్ టీం సభ్యులు ఎన్నికల వ్యయ నియంత్రణ పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలలో డబ్బులు పంపిణీ, మద్యం నియంత్రణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీంలు నిఘా ఉంచాలని అన్నారు. ఏఈఓ లు ప్రతి రోజు రిపోర్ట్స్ జిల్లా ఎన్నికల వ్యయ నియంత్రణ కమిటీ నోడల్ అధికారికి సమర్పించాలని అన్నారు. సిపి రంగనాధ్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పోలీస్ అధికారులది కీలక పాత్ర అని, ఎన్నికల విధులలో అందరు సమన్వయంతో పనిచేయాలి అని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు, మహేందర్ జీ, అశ్విని తనజీ, డిఆర్ఓ గణేష్, ఏసిపి బారి, ఆర్డీఓ రమేష్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

# " ఇంటర్నల్ హ్యాకథాన్ ఫర్ ఎస్ఐహెచ్ 2023" విజయవంతం

**మొదటి పేజీ తరువాయి....** జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ వి సతీష్ కుమార్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023 విజయవంతంగా నిర్వహించడం పట్ల అధ్యాపక సమన్వయకర్తలను, విద్యార్థుల సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై విజ్ఞానం నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఈ రకమైన విద్యార్థుల సాంకేతిక వేదికలను ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అలవర్చుకుంటున్నారని అన్నారు. అంతర్గత హ్యాకథాన్ థీమ్‌లు, స్మార్ట్ ఆటోమేషన్, ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్, హెరిటేజ్ అండ్ కల్చర్, మెడ్‌టెక్/బయోటెక్/హెల్త్ టెక్, అగ్రికల్చర్ ఫుడ్ టెక్., రూరల్ డెవలప్‌మెంట్, స్మార్ట్ వెహికల్స్, రోబోటిక్స్ అండ్ డ్రోన్స్, ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్, స్మార్ట్ ఎడ్యుకేషన్, క్లీన్, గ్రీన్ టెక్నాలజీ, వ్యవసాయం, ఆహార సాంకేతికత, గ్రామీణాభివృద్ధి, బ్లాక్‌చెయిన్ అండ్ సైబర్ సెక్యూరిటీ, పునరుత్పాదక, స్థిరమైన శక్తి, విపత్తు నిర్వహణ, బొమ్మలు, ఇతరాలు సంస్థ ఐ స్క్వేర్ ఆర్ఈ సంస్కృతిని పెంపొందించడానికి విద్యార్థుల వర్క్‌షాప్‌లు, ఫలవంతమైన చర్చా సమావేశాలను నిర్వహిస్తోంది. లైవ్ ప్రాజెక్ట్‌ల రూపకల్పనకు కూడా ఇవి ఉపయోగపడతాయి అని సగర్వంగా తెలిపారు. ప్రస్తుత సమాజ ప్రయోజనాల కోసం వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో, జీవనోపాధి మెరుగుదల కోసం విద్యార్థులందరూ కృషి చేయాలని ఆయన సగర్వంగా తెలిపి ముగించారు. ఈ సందర్భంగా సి-ఐ స్క్వేర్ రీ హెడ్ ప్రొఫెసర్ కె రాజా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 6 మంది విద్యార్థులతో 85 టీమ్‌లు చురుకుగా పాల్గొన్నాయని, వారి ఆవిష్కరణలను ప్రదర్శించారని కూడా ఆయన హైలైట్ చేశారు. విజయవంతమైన పారిశ్రామికవేత్తలతో విద్యార్థుల హ్యాకథాన్‌లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు నిర్వహించడం ద్వారా ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంస్కృతిని ప్రోత్సహించడమే సి-ఐ స్క్వేర్ ఆర్ఇ లక్ష్యమన్నారు. విద్యార్థి సంఘం, అధ్యాపకుల మధ్య ఆవిష్కరణ, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొందించడానికి ఇది ఐఐసి, ఎంఎస్ఎంఈ-బిఐ, ఎన్ఐఎస్పి, ఈడిసి వంటి నాలుగు స్తంభాలను కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో ఐ స్క్వేర్ అర్ఈ సెంటర్ హెడ్ ప్రొఫెసర్ కె రాజా నరేందర్‌రెడ్డి, ఐఐసి కిట్స్ ప్రెసిడెంట్ డా సునీల్ ప్రతాప్ రెడ్డి, సీఎస్ఈ-ఎన్ ఇంఛార్జి హెడ్ ప్రొ వి శంకర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్, పిఎస్‌డి అండ్ పిఆర్ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్ కుమార్ దోర్తి, డాక్టర్ ఎస్ కిరణ్, కె అజిత్ రెడ్డి, విద్యార్థి సమన్వయకర్తలు ఎం ప్రణవ్ చంద్ర, కె వృషిక, కె రూఫస్ పాల్, ఆర్ శ్రావ్య, ఏ తేజ దీప్తి, విద్యార్థి కోఆర్డినేటర్లు పి కృష్ణ వర్ధన్, సాయి కౌశిక్, కె విష్ణు, పి కౌశిక్ కమల్, వివిధ విభాగాల విభాగాధిపతులు, డీన్ లు, ఫ్యాకల్టీ, సిబ్బంది, 520 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

# ఆరోగ్యశ్రీ పథకం 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు



**హనుమకొండ, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని దారిద్రరేఖకు దిగువ ఉన్న వారి ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకంతో సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విషయం తెలిసినదే. అయితే ఆరోగ్యశ్రీ పథకం కింద 1672 వ్యాధులకు వైద్యం అందిస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ లో కొంతమందిని మాత్రమే కవర్ చేశారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ లో కవర్ గాని ప్రజలను దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం అందాలని మన కేసీఆర్ ఆరోగ్యశ్రీ పథకంని 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచారు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇచ్చారు. ఇది ప్రజలు గమనించి ప్రతి ఒక్కరూ ఈ కేవైసి చేసుకొని ఈ పథకానికి అర్హులు కాగలరని కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించడం జరిగింది.

ఆరోగ్యశ్రీ ఈ కేవైసి తప్పని సరి :

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ ఈ కేవైసి చేపించుకుంటేనే వారు 5 లక్షలకు అర్హులవుతారు. కావున ప్రతి ఒక్కరూ మీ దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ (సిఎస్‌సి) లేదా మీ సేవ సెంటర్ లలో ఉచితంగా ఈ కేవైసీ చేయించుకోగలరు. ఈ కేవైసి చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వబడును అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సిఎస్‌సి జిల్లా మేనేజర్ పసుల పవన్ :

జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ లో క్యాంప్ మోడల్ లో అరోగ్యశ్రీ ఈ కేవైసీ చేయడం జరుగుతుంది. దీని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని ప్రజలందరూ ఈ కేవైసీ చేసుకోగలరని సూచించారు. ఈ కైవైసి చేసుకోవడానికి తెల్ల రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ ను తీసుకెళ్లాలి. ఆధార్ కి మొబైల్ నెంబర్ లింక్ లేనియెడల బయోమెట్రిక్ తో ఈ కేవైసీ చేయబడును. ఇదివరకు ఆయుష్మాన్ భారత్ లో రిజిస్టర్ అయిన రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీలో రిజిస్ట్రేషన్ చేస్తే ఆల్రెడీ రిజిస్టర్డ్ అని వస్తుంది దీనికి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రజలందరికీ అటు ఆయుష్మాన్ భారత్ లో, ఆరోగ్యశ్రీలో కొత్తగా డిజిటల్ కార్డులు ఇవ్వడం జరుగును.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చల్లా దంపతులు



**వరంగల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** తన పుట్టినరోజు సంధర్భంగా పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కుటుంబసమేతంగా వెళ్ళి వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితుల మంత్రోచ్ఛారణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ అమ్మవారి దీవెనలు, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, మరోమారు దీవించి మూడోసారి కూడా పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధికి మరింత పాటుపడుతానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే చల్లాకి శుభాకాంక్షలు తెలిపిన సిఎం కేసీఆర్



**హనుమకొండ నక్కలగుట్ట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ళు ఆయు:రారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఖండాంతరాలు దాటిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై అభిమానం





**వరంగల్, సెప్టెంబర్ 8, మనం ప్రతినిధి :** పరకాల అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బర్త్ డే సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలో ఉన్న అభిమానులందరూ ఆయన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో ఖండాంతరాలు దాటి మరీ అమెరికాలో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరుగుతున్నాయి. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఉన్న టైమ్స్ స్క్వేర్ ప్లాజా నందు చల్లా అభిమానులు లెనిన్ గౌడ్, స్టాలిన్ పలువురు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. అక్కడున్న స్క్రీన్ పై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వీడియోను ప్రదర్శిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆ వీడియోను చూసిన అక్కడ వారంతా ఎమ్మెల్యే చల్లాకి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క





**ములుగు, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** గోవిందారావుపేట మండలం లోని దుంపిల్ల గూడెం గ్రామానికి చెందిన బొబ్బ మల్లా రెడ్డి, ఎల్బినగర్ గ్రామానికి చెందిన సనప రాజ్యలక్ష్మి అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాలను ఏఐసిసి జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క శుక్రవారం పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల ఇంఛార్జి కొంపెల్లీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రసపుత్ సీతారాం నాయక్, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూడి సత్తిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఎంపీటీసి గోపిదాసు ఏడుకొండలు, కట్ల జనార్ధన్ రెడ్డి, సామ హనుమంత రెడ్డి, బొల్లు కుమార్, అజ్మీరా సమ్మాలు, కందుల అశోక్, మూడ్ ప్రతాప్, లావుడియ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ లో చేరిన 80 కాంగ్రెస్ కుటుంబాలు

### ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది



**నెక్కొండ, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన 80 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసే బిఆర్ఎస్ లోకి భారీ ఎత్తున వలసల వెల్లువ సాగుతుందని తెలిపారు. 2023 మార్చిలో సంభవించిన వడగండ్ల కారణంగా నష్టపోయిన రైతాంగానికి అందిస్తున్న చెక్కుల పంపిణీ విషయంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ధర్నాలు నిర్వహించి, నిరసన కార్యక్రమాలు చేస్తున్న విషయంపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే నష్ట పరిహారం నియోజకవర్గంలో ఇంకా 3,000 మంది రైతులకు అందాల్సి ఉంది. రెండో విడతగా వారందరికీ తప్పక న్యాయం జరుగుతుంది ఈ లోపే ఆవేశపడి అసత్య ప్రచారాలు చేస్తూ, రైతులను తప్పుత్రోవ పట్టిస్తున్న కాంగ్రెసుకు త్వరలోనే బుద్ధి చెప్తాం, రెండుసార్లు భారీ ఎత్తున సంబంధించిన వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన రైతులకు 56 కోట్ల రూపాయలను మంజూరు చేయించిన ఘనత మాది. మన ప్రాంత రైతులకు ఎక్కువ స్థాయిలో న్యాయం చేయవలసిందిగా అనేకసార్లు ముఖ్యమంత్రి కి మొరపెట్టగా దక్కిన ఫలితం. ప్రకృతి బీభత్సం సృష్టించిన నాడు బాధిత ప్రాంతాల్లో ఈ ప్రతిపక్ష నాయకులు ఒక్కరూ కనిపించలే.. ఆనాడు మనమే తక్షణమే స్పందించి లెక్కగట్టి ఒక్క రైతు కూడా నష్టపోకుండా పరిహారాన్ని మంజూరు చేయించాం. నియోజకవర్గంలో 40 వేల మంది రైతులకు చెక్కులను అందిస్తూ వస్తున్నాం, అధికారుల వద్ద క్లరికల్ మిస్టేక్స్ కారణంగా లోపాలు జరిగి ఉండొచ్చు వాటన్నిటిని పర్యవేక్షించాం. ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతుకి ఏనష్టం జరిగినా మీ పక్షాన స్పందించే వ్యక్తిని నేను అని అన్నారు. ప్రతిపక్షాల లాగా మేకప్ ఫ్యాకఫ్ మనస్తత్వం నాది కాదు. నిత్యం ప్రజలతోనే ప్రజల వద్ద, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటున్న. కేవలం బిఆర్ఎస్ పార్టీ వాళ్లకే ఇచ్చుకున్నారనే అసత్య ప్రచారంలో వాస్తవం లేదు. అభివృద్ధి విషయంలో సుపరిపాలనను అందరికీ అందించే విషయంలో నాకు ఎలాంటి తారతమ్యం లేదు ప్రతిపక్షాలు వక్రబుద్ధిని మార్చుకోవాలని సూచన చేస్తున్నా, గ్రామాలలో చిచ్చుపెట్టి, ప్రజల్లో ఐక్యతను చెడగొట్టి ఇన్నేళ్లు చీకటి పాలన అందించారు ఇకనైనా రిటర్మెంట్ తీసుకుంటే మీకే మంచిది, ఇంకా ఈ ప్రాంతాన్ని వెనుకబాటుకు గురిచేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. ఈ ప్రాంత ప్రజలకు ఏం కావాలో మీకంటే నాకే ఎక్కువ తెలుసు అందుకే ఎవరు అడక్కుండా ఎలాంటి డిమాండ్ లేకుండా అనేక పైలెట్ ప్రాజెక్టులకు నర్సంపేట కేంద్ర బిందువు అయింది. ఇటీవల 75 కోట్ల రూపాయలతో ఆధునిక వ్యవసాయ యంత్రాలు మరియు పనిముట్లను మంజూరు చేయించడం జరిగింది. ప్రతీ రోజు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ కి మద్దతునిస్తూ, అధికార పార్టీకి పట్టం కడుతున్న తీరును ఓర్వలేకనే ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు చేస్తూ, ప్రజల్లో పలుచనవుతున్నారన్నారు. పెద్దకొర్పోల్ గ్రామం నుండి నేడు పార్టీలో చేరిన వారుతక్కెళ్ళపల్లి బాబు, ఎల్లయ్య, మహేందర్, దాసరి యాకయ్య, మహేందర్, చెరుకు శ్రావణ్, శ్రీకాంత్, సాయి కుమార్, వట్టే అఖిల్, కుమారస్వామి, బిర్రు సాయిలు, మైసయ్య, లక్ష్మీనర్సు, బిర్రు అశోక్, మట్టే స్వామి, బిర్రు లక్ష్మి, బిర్రు సుగుణ, రేణుక, రమ, వెంకటమ్మ, మట్టే రవలి, బిర్రు సమ్మక్క, దుర్గం కనకరాజు, దుర్గం నరేష్, నిఖిల్, చిలువేరు రాములు, గౌరీ కుమార స్వామి, దుర్గం యాదయ్య, ఎల్లయ్య, బిర్రు కోమల, బిర్రు లక్ష్మణ్, దుర్గం సురేష్, గుర్గాల రాంమూర్తి, జమండ్ల అశోక్, బిర్రు సంపత్, రమేష్, నవీన్, రాజేందర్, సుధాకర్, లక్ష్మణ్, సతీష్, సంపత్, ప్రశాంత్, నాగరాజు, మనోహర్, రాఘవయ్య, నితిన్, సందీప్, సునీల్, అశోక్, మట్ట సతీష్, యాకూబ్, మట్ట చేరాలు, అశోక్, వెంకన్న, మట్ట స్వామి, రాములు, బుచ్చిరెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, సుధాకర్, సునీల్, ఎల్లయ్య, సారయ్య, అన్వేష్, రవికుమార్, భాస్కర్, రాజు, కృష్ణ, సునీల్, చంద్రయ్య, వెంకటయ్య, శివమణి, మహేందర్, వెంపటి వెంకన్న తదితరులు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక సర్పంచ్ పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్స్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో

# నిత్యవసరాల పంపిణీ



**హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** రెడ్ క్రాస్ హనుమకొండ అద్వర్యంలో స్వయంకృషి వృద్ధాశ్రమంలో 25 మంది వృద్దులకు 250 కిలోల బియ్యం, 25 కిలోలో నూనె ప్యాకెట్లు, 25 కిలోలో పప్పు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ పాలకవర్గం గురువారం ములుగు రోడ్ దగ్గర ఉన్న స్వయంకృషి వృద్దాశ్రమం సందర్శించి వృదులను పరామర్శించి రెడ్ క్రాస్ హనుమకొండ ఆధ్వర్యంలో 25 మంది వృద్దులకు 250 కిలోల బియ్యం, 25 కిలోలో నూనె ప్యాకెట్లు, 25 కిలోల పప్పు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా పాలకవర్గం మాట్లాడుతూ ఈ ఆశ్రమములో ఉన్న 65 సంవత్సరాలు పైబడిన వారికి చిన్న పిల్లల మాదిరిగా సేవ చేస్తున్న స్వయంకృషి వృద్దాశ్రమ నిర్వాహకులను అభినందించారు. అదేవిదంగా వచ్చే చలికాలంలో ఈ 25 మంది వృద్దులకు దుప్పట్లు పంపిణి చేస్తామని తెలిపారు. ఈ వృద్ధాశ్రమానికి మా రెడ్ క్రాస్ తరుపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాసరావు, స్వయంకృషి ప్రెసిడెంట్ శుభ, భాగ్యమ్మ, అనిత, సుగుణ, రాధా, అనూష, ప్రవిత, రమ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి యువసేన సేవసమితి ఆధ్వర్యంలో బియ్యం వితరణ



**పర్వతగిరి, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** పర్వతగిరి మండలకేంద్రం అల్లూరి కాలనిలో ఉబ్బని వెంకటయ్య ఇటీవల అకాలంగా మృతిచెందగా అల్లూరి యువసేన సేవసమితి అధ్యక్షుడు నాగుల రాజు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కిలోల సన్న బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు మాడుగుల అఖిల్, ప్రధాన కార్యదర్శి చీదురు శంకర్, యూత్ సభ్యులు చెనమాల అనిల్, ఏడెల్లి ప్రదీప్, ముద్దన రాహుల్, చెనమాల శివ, తుంగ పృద్వి, పటేల్ శ్రీకాంత్, చెనమామ నరసయ్య, ఉబ్బని రజినీకాంత్, లచ్చయ్యపాల్గొన్నారు.

# పల్లా వద్దు... పోచంపల్లి ముద్దు...





**-ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్**

**నర్మెట్ట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** రాజకీయాలు కాదు నియోజకవర్గం ముఖ్యం పల్లా రాజేశ్వర్ రెడ్డి వద్దు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముద్దు ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకెపి మండల సమాఖ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు మాట్లాడారు మండలంలోని బికే తండా, రక్త తండాలలో బీటి రోడ్ల నిర్మాణం కోసం ఐటీడీఏ నిధులు రూపాయలు 5.70 కోట్లు సిసి రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ నిధులు రూపాయలు రెండు రూపాయలు ఐదు ఐదు కోట్లు మంజూరి ఇప్పించిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నాడని అన్నారు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని అధిష్టానం జనగామ ఎమ్మెల్యే టికెట్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా అందజేస్తామని అన్నారు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రామిని శివరాజ్ గుప్తా, సర్పంచులు శ్రీనివాస్, లకావత్ కిరణ్ కుమార్, కమిటీ హేమలత రాజలింగం, రజిత, రవి, జ్వాలా, శ్వేతా కిషన్, నీరటి సుధాకర్, రాణి, ఎంపీటీసీ ఏర్పుల చైతన్య, ఎబినేజర్, పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డం పరుచురాములు, పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, బండి తిరుపతిరెడ్డి, పండుగ మల్లేశం తోపాటుగా 150 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చెన్నారావుపేట మండల వ్యవసాయాధికారి కార్యాలయం రైతుల ముట్టడి

**వ్యవసాయ అధికారులపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పిఎస్ లో ఫిర్యాదు**

**సమాధానం చెప్పని వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులు అడ్డం పెట్టుకొని పోలీసుల వలయంలో దాక్కున్నారన్న రైతులు..**

**వ్యవసాయ అధికారి ఏఈవో స్మితను సస్పెండ్ చేయాలంటూ భారీ ఎత్తున రైతుల నినాదాలు**



చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 వ సంవత్సరంలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు గాను జరిగినటువంటి పంట నష్టం కింద ఎకరాకు పదివేలు చొప్పున ప్రభుత్వం ప్రకటించింది కానీ వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అర్హత ఉండి నష్టపోయిన రైతులకు నష్టపరిహారంలో చోటు దక్కలేదు. సుమారు 600 మంది బాధిత రైతుల తోటి శుక్రవారం ఏఓ ఆఫీస్ తోగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది. రైతులు ఆరు కాలం పండించి పంట నష్టం దక్కక లబోదిబో అని రోడ్డుమీద బాధపడుతున్న వ్యవసాయ అధికారులు తీరికగా 12 గంటల తర్వాత కార్యాలయం రావడం జరిగింది. వారి తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం పొందే వరకు పోరాటం చేస్తామని దీక్షకు కూర్చున్నారు ఎంతకు దీక్షను విరమించుకోకున్నప్పటికీ పోలీసులు చేరుకొని వచ్చినటువంటి రైతుల పేర్లు అధికారులను నమోదు చేసుకోమని చెప్పడంతో రైతుల పేర్లు వారి పంట వివరాలు నమోదు చేసుకున్నారు. ఇదే సమయంలో వ్యవసాయ అధికారులు యాంత్రికరణ పేరుతో మళ్లీ రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ఉన్నటువంటి రేట్ల కంటే అధిక రేట్లు చూపిస్తూ అధికారులు కమిషన్ పొందే ప్రయత్నం చేస్తున్నారు, ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని కూడా రైతులు హెచ్చరించారు. ఏఈఓ స్మితను సస్పెండ్ చేయాలంటూ రైతులు భారీ ఎత్తున నినాదాలు చేశారు.అదేవిధంగా బాధిత రైతులు వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ లపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం విశేషం. రైతులకు అందించవలసిన చెక్కులను తనతో పాటు ఇంటికి తీసుకపోయినాడు ఏఈఓ సంపత్ పై కూడా విచారణ చేయమని అధికారులను ఫిర్యాదు చేయడం జరిగింది.

# నియోజకవర్గంలో ఘనంగా చల్లా జన్మదిన వేడుకలు

**పరకాల, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** నియోజకవర్గంలోని పరకాల క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల క్యాంప్ కార్యాలయంలో మహిళలు బోనాలతో ఆట పాటలతో నృత్యాలు చేశారు ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపు ఖాయమని అభివృద్ధి చేసిన నాయకుడి వెంట ఉంటామని ఆనందం



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద సంఖ్యలో నన్ను ఆశీర్వదించడానికి విచ్చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు మీ ప్రేమాభిమానాలకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానాని మీకు మరింత సేవ చేసె అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడా, పరకాల పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# ఉపాధి అవకాశాలను పెంపొందించుటకు సర్వోదయ కృషి

## డాక్టర్ పల్లెపాడు దామోదర్



**పరకాల, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** ఉపాధి అవకాశాలను పెంపొందించుటకు సర్వోదయ కృషి చేస్తుందని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం సంస్థ పరకాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సంస్థ గత 30 సంవత్సరాల నుండి మహిళలకు, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచడానికి ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. సంస్థ మహిళల నైపుణ్య పెంపుదల, ఆర్థిక ఎదుగుదలే కుటుంబ ఎదుగుదల గా భావిస్తుందని మహిళల కోసం ప్రత్యేకంగా ఆర్థిక అభివృద్ధి సాధించడానికి వడ్డీ లేని రుణాలను అందించి, వారి జీవనోపాధుల పెంపుదలకు తోడ్పడుతుందని ఈ సందర్భముగా తెలిపారు. సంస్థ ఇప్పటి వరకు దాదాపు 4000 మంది మహిళలకు, యువతులకు కంప్యూటర్, కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారు స్వయం ఉపాధి పొందేలా కృషి చేస్తుందని అన్నారు. సంస్థ శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సమాచారాన్ని మరియు సలహా సూచనలను ఎప్పటికప్పుడు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలానికి చెందిన వివిధ గ్రామాల నుండి 45 మంది శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.

# పల్లా దూకుడు కేటీఆర్ చెక్





**-పోచంపల్లి కోసమే చెక్ పెట్టాడా ?**
**-తొందర పడవద్దు అంటూ నేతలకు దిశా నిర్దేశం**
**-జడ్పీ చైర్మన్ నిర్వహించిన రహస్య సమావేశానికి పల్లా గైర్హాజరు**
**-జనగామ బిఆర్ఎస్ రాజకీయంలో చిచ్చు**

**జనగామ, సెప్టెంబర్ 8, మనం ప్రతినిధి :** జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి కోసం రహస్యంగా నిర్వహించిన సమావేశానికి కేటీఆర్ చెక్ పెట్టడంతో సమావేశానికి హాజరుకాకుండా వెను తిరిగాడన్న వార్తలు దవనంలా వ్యాపిస్తున్నాయి. టికెట్టు ఎవరికి అన్నది కన్ఫామ్ కాకముందే నీ వర్గం నా వర్గం అంటూ ముగ్గురు నేతల మధ్య జరుగుతున్న పోరు తీవ్రతరంగా మారింది. దీంతో జనగామ నియోజకవర్గంలో ఉన్న చోట మోట లీడర్ల ను అటు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వెంట తిరుగుతూ అయోమయంలో పడేస్తున్నారు. రహస్య సమావేశాలు నిర్వహించడంతో వ పార్టీ కే నష్టం జరుగుతుందని గమనించిన మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జనగామ టికెట్ ఆశిస్తున్న టిఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది.

పోచంపల్లి కోసమే వార్నింగ్ ఇచ్చాడా ?

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు అత్యంత సన్నిహితుడైన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని రోజులుగా జనగామ టికెట్ పై కన్ను వేయడంతో పోచంపల్లి కే టికెట్ వస్తుందని జనగామ టిఆర్ఎస్ లీడర్లు తమ వెంట తిరగడం ప్రారంభించారు. ఇదే కాకుండా జనగామ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే నిదుల నుండి దేవాలయాల అభివృద్ధి కోసం వెచ్చించి తనదైన శైలిలో కార్యకర్తలను మలుచుకున్నట్టు తెలుస్తోంది . అభివృద్ధి చేసే నాయకుడే కావాలంటూ తన వర్గంలో చేరిన కార్యకర్తలు నాయకులు నియోజకవర్గంలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారం అందవేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు నియోజకవర్గాలను పెండింగ్ పెట్టడంతో పాటు అందులో జనగామ నియోజకవర్గం పెండింగ్ లో ఉండడంతో పోచంపల్లి కోసమే కేటీఆర్ పెండింగ్ లో పెట్టాడు అనేది దావనంలా వ్యాపిస్తుంది. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కేటీఆర్ జనగామలో జరుగుతున్న రహస్య సమావేశాలకు చెక్ పెట్టడం పోచంపల్లి కోసమే అని అనిపిస్తుందని కొందరు నాయకులు చెవులు కోరుకొంటున్నారు. ఏది ఏమైనా బిగ్ బాస్ ప్రకటించినప్పుడే జనగామ కు ఎవరు అనేది క్లారిటీ వచ్చేస్తుంది.

## లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో అమరాన్ బ్యాటరీ పంపిణీ కార్యక్రమం




**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారుల కోసం అమరాన్ ఇన్వర్టర్ బ్యాటరీ పంపిణీ కార్యక్రమం జరిగింది. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో హైదరాబాద్ బేగంపేట ప్రాంతానికి చెందిన తాడేపల్లి వీరబ్రహ్మం శ్రావణి దంపతులు వారి కుమారుడు మహేందర్, కుమార్తె ప్రవళిక సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారుల కోసం వారు కరెంటు పోయినప్పుడు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం 7,500 రూపాయల విలువ గల అమరాన్ ఇన్వర్టర్ బ్యాటరీ అందించడం జరిగింది. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

## కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని నిరసన

**-ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష**




**జనగామ, సెప్టెంబర్ 8, మనం ప్రతినిధి :** విద్యాశాఖలో కాంట్రాక్టు గా పని చేస్తున్న మహిళా ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం జనగామ చౌరస్తాలో సమగ్ర శిక్ష అభియాన్ వారు జిల్లా విద్యాశాఖలో సుమారు 450 మందిమి కాంట్రాక్టు ఉద్యోగులుగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని ఇందుకుగా తమను రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షను జరుపుతున్నామని అన్నారు. ఐదవరోజు నిరసనలో భాగంగా వినూత్న రీతిలో నిరసన తెలుపారు.

# మంత్రి కేటీఆర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** తనపై నమ్మకంతో వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి ప్రకటించడం పట్ల కృతజ్ఞతతో యుఎస్, దుబాయ్ పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి, పురపాలన శాఖ మంత్రి కేటిఆర్ ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం మర్యాదపూ ర్వకం గా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య మంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కి ప్రకటించడం పట్ల, యుఎస్, దుబాయ్ పర్యటనకు వెళ్లి తెలంగాణ కు భారీ పెట్టుబడులు తీసుకోని రావడానికి కృషి చేసి విజయవంతంగా పర్యటన ముగించుకుని హైదరాబాద్ విచ్చేసిన మంత్రి కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఆశీర్వాదం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తు ప్రజాసేవలో ముందుంటానని ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.

# ప్రతి ఓటర్ వివరాలు పక్కగా ఉండాలి





**జిడబ్ల్యూఎంసీ, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** ప్రతి ఓటర్ వివరాలు పక్కగా ఉండాలని ఏఆర్ఓ / జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో 106 నియోజకవర్గంలోని వరంగల్, ఖిలా వరంగల్ ఏఈఆర్ఓ లు, బిఎల్ఓ సూపర్వైజర్లతో ఓటరు జాబితాలోని ఏఎస్డి పై (%ఖఎంవత్వవ, ఒష్త్రఅట్-వం, ఎమ్ఫ్ట్ర%) పై తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జారీచేసిన ఎస్ఎస్ఆర్ లో నియోజకవర్గంలోని ఓటరు జాబితాలలోని బిఎల్ఓ ల ద్వారా చేసిన పరిశీలించి ఏఎస్డి ల పరిశీలన చేసి రిమార్క్ లతో కూడిన చెక్ లిస్ట్ జాబితాను వెంటనే అందజేయాల్సిందిగా సూచించారు. ఒకే వ్యక్తి రెండు అంతకు మించి వేరువేరు పోలింగ్ కేంద్రాలలో నమోదైనట్లుగా ఉన్నట్లయితే అందులో ఓటరు నిర్ణయం మేరకు ఒక్క పోలింగ్ కేంద్రం పరిదిలో ఓటరుగా ఉంచి మిగిలిన స్థానాల నుండి తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో బల్దియా సెక్రటరీ విజయలక్ష్మి, సీఎంహెచ్ఓ రాజేష్, వరంగల్, ఖిలా వరంగల్, తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, బిఎల్ఓ సుపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి**



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం లోని బండా అవుతాపూరం గ్రామానికీ చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు..పార్టీలో చేరిన వారిలో మరుపట్ల అనిల్ బిజెపి బూత్ అధ్యక్షుడు, కట్కూరు రాజు, గుండె రాజు, మారుపట్ల రాజు, మరిపట్ల రాములు, బరిగెలస్వామి, మరుపట్ల సోమయ్య, మరుపట్ల బుచ్చయ్య. కాంగ్రెస్, మంద ఉపేందర్, తాటికాయల సుగుణాకర్, మరుపట్ల అజీమ్, మరుపట్ల మురళి, అల్లాడి శ్రీనివాస్, మరుపట్ల వెంకటయ్య, మంద బాబు, మంద ఏలియా, మరపట్ల కిట్టు వీరితో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఆరూరి



**మడికొండ, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో జరిగిన పాలకుర్తి మండల ఎంపీపీ నల్ల నాగిరెడ్డి కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శుక్రవారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** చెన్నరావుపేట మండలం చెరువుకొమ్ము తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ పార్టీ సీనియర్ నాయకులు భూక్య ఉమ్లా, భూక్య స్వామి, భూక్య రాజు, భూక్య నరేష్ లతో పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే లిపెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం పెద్ది మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో గడపగడపకు సంక్షేమం అందిందని ఇంత భారీ ఎత్తున ఏ ప్రభుత్వ ఆయాంలో పేదలకు సంక్షేమ ఫలాలు అందించలేదని. అందుకే ప్రజలు ఆకర్షితులై భారీ ఎత్తున బిఆర్ఎస్ లో చేరుతున్నారని రాబోయేది కూడా మన ప్రభుత్వమే అని, నూతనంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్విట్టర్‌లో వచ్చిన విన్నపానికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అరూరి

**-దివ్యాంగురాలికి బ్యాటరీ వీల్ చైర్ అందించిన ఎమ్మెల్యే**



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీలత పుట్టుకతోనే వికలాంగురాలు. అయినా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా గ్రామంలో బట్టల షాప్ నిర్వహిస్తూ స్వయం ఉపాధి పొందుతోంది. అయితే తాను ఇంటి నుండి షాప్ కు షాప్ నుండి ఇంటికి వెళ్లేందుకు ఇబ్బంది అవుతుండడంతో ట్విట్టర్ వేదికగా మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే అరూరి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కి ట్యాగ్ చేస్తూ తనకు వీల్ చైర్ అందించాలని కోరింది. దింతో వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వికలాంగుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి తో మాట్లాడి జెట్టి శ్రీలత కి బ్యాటరీ వీల్ చైర్ ను అందించారు. దింతో జెట్టి శ్రీలత మంత్రి కేటీఆర్ కి, ఎమ్మెల్యే అరూరి రమేష్ కి, వాసుదేవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీ

**వరంగల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ సిపి ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారిలో ఎన్. క్రిష్ణ వేణి మామూనూర్ నుండి కాజీపేట్, ఎం రమేష్ పరకాల నుండి కాజీపేట్, జి వెంకన్న ఇంతేజార్ గంజ్ నుండి మిల్స్ కాలనీ, బి హరికృష్ణ స్టేషన్ ఘన్‌పూర్ నుండి మిల్స్ కాలనీ, ఎండి తాజ్ మహమ్మద్ కాజీపేట్ నుండి విఆర్ కు బదిలి అయినారు.

## బాధితునికి సర్టిఫికెట్లు అప్పగింత



**టేకుమట్ల, సెప్టెంబర్ 8, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అంబాల పవన్ కళ్యాణ్ సన్నాఫ్ మహేందర్ ఇటీవల జరిగిన జిఎంఆర్ ట్రస్ట్ వారి ఉచిత లైసెన్స్ శిక్షణ దరఖాస్తు కార్యక్రమంలో తనకు చెందిన ఎస్ఎస్సి మెమో ఆధార్ కార్డ్ సర్టిఫికెట్స్ పోగొట్టుకొని పోలీస్ స్టేషను ఆశ్రయించారు సర్టిఫికెట్లను పోలీసు సిబ్బంది తనకు వెతికి పెట్టి పవన్ కు అందజేశారు. ఈ యొక్క సేవకు ఎస్సై గట్ల సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ కు తల్లిదండ్రులు విద్యార్థి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు